క్లుప్తంగా

అంబటికి అభినందనలు



అంబటి రమేష్‌ను అభినందిస్తున్న శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు

ఆకివీడు: ఆకివీడు పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా అంబటి రమేష్ నియామకం పట్ల శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు అభినందించారు. భీమవరంలోని మోషేన్‌రాజు చాంబర్‌లో శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా మోషేన్‌రాజు మాట్లాడుతూ రమేష్ సేవలు పార్టీకి మరింత ఉపయోగపడే విధంగా పట్టణ కమిటీ అధ్యక్ష పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. యువత ముందుకు వచ్చి పార్టీ పగ్గాలు చేపట్టి వచ్చే ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీటీడీ మాజీ సభ్యులు గోకరాజు రామరాజు, భీమవరం ఎన్నికల పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వానపల్లి బాబూరావు, వాడపల్లి జగన్, పుప్పాల పండు, కురెళ్ల పాలు తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ



మావుళ్లమ్మకు బంగారం సమర్పిస్తున్న దాతలు

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి శనివారం భీమవరానికి చెందిన అడ్డాల రంగారావు రావు కుమారుడు అడ్డాల నాని దంపతులు 8 గ్రాముల బంగారం సమర్పించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొప్పేశ్వరరావు దాతలకు అమ్మవారి ఆశీర్వాచనం అందించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ముత్యాల రామారావు, చెల్లంకి శేషగిరి, తాళ్ల పూడి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్‌పర్సన్ కోటిపల్లి బాలదుర్గ

వీరవాసరం: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వీరవాసరం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ వీరవల్లి దుర్గ భవాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్ పర్సన్ కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు (బాబు) మాట్లాడుతూ మండలంలోని గ్రామాల పురోభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజా సమస్యలపై మండల స్థాయి అధికారులు తక్షణం స్పందించాలని సూచించారు. మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ విజయబాబు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అడ్డాల శ్రీరామ్ చంద్ర మూర్తి, బోను జోత్స్నాదేవి, నాగరాజు పద్మ కల, పెంటకోటి సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

కాళ్లకూరు వెంకన్నకు ఊంజల్ సేవ



ప్రత్యేక దీపాలంకరణలో స్వామి, అమ్మవార్లు

కాళ్ల: మండలంలోని కాళ్లకూరు గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి సహస్ర దీపాలంకరణ సేవ, అష్టోత్తర శతనామార్చన ఊంజల్ సేవ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమాన్ని హైదరాబాద్ వాస్తవ్యులు పెన్మెత్స రియాష్ వర్మచే వేద పండితుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక దీపాలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మాఘమాసం పౌర్ణమి విశేష పర్వదినం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.అరుణ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భీమవరంలో..

భీమవరం (ప్రకాశంచౌక్): జువ్వలపాలెం రోడ్డులోని శ్రీపద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి మాఘ పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాదిరాజు సత్యనారాయణరాజు-భానుమతి దంపతులతో 80 కిలోల పుష్పాలతో పూజ, అలంకరణ చేశారు. భక్తులు స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సంక్షేమ పాలనను ఆశీర్వదించండి

కాళ్ల: గడపగడపకు మన ప్రభుత్వం అందించే నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పడుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. కాళ్ల మండలం జువ్వలపాలెం గ్రామంలో హరిజన పేటలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలు సీసీ రహదారి నిర్మాణ పనులు శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గత తెలుగుదేశం పాలనలో హరిజన పేట రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదన్నారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో స్థానికులు రోడ్డు సమస్యలు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. దీంతో వెంటనే రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. హరిజన పేటలో రూ .20 లక్షలతో సీసీ రహదారి నిర్మాణంతో పాటు రహదారిని అనుకుని మిగిలిన రోడ్డును కూడా స్థానికుల కోరిక మేరకు మిగిలిన రోడ్డును కూడా పంచాయతీ, మండల పరిషత్ నిధులతో నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకుంటే గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతాయన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి అవినీతికి తావు లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ పేద కుటుంబాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. రహదారి నిర్మాణం పనులు త్వరితగతిన నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జడ్పీటీసి పచ్చిగోళ్ల సోమేశ్వరరావు,ఉప సర్పంచ్ కటారి లక్ష్మీపతి రాజు, పార్టీ నాయకులు రుద్రరాజు రామకృష్ణంరాజు, ముదిండి సురేష్ రాజు, ఎంపీటీసీలు మీసాల శ్రీనివాస్, గుర్రం బెనహర్, గోకరాజు వినోద్ రాజు, బోధనపు కన్నయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జువ్వలపాలెం గ్రామంలో సీసీ రహదారి నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



యండగండిలో బ్లాక్ లెవెల్ హెల్త్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

ఉండి: మండలంలో రూ.కోటిలతో చిలుకూరు, మహదేవపట్నం ఆర్అండ్‌బీ పనులు త్వరగా జరుగుతున్నాయి. నిర్మాణాలు ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే రోడ్డు విస్తరణ, సీసీ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతున్నాయి. గ్రామ పరిధిలో 300కి.మీ సీసీ రోడ్లు ఇప్పటికే పూర్తి చేశారు. ఈ కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ వైఎస్సార్ సీపీ నాయకుడు ముదునూరి వెంకటసోమ రాజు, నాయకులు రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కూనపరాజు, పంచాయతీ కార్యదర్శి సాత్వికం పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఉండి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శనివారం యండగండిలో సుమారు రూ.50 లక్షల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బ్లాక్ లెవెల్ హెల్త్ యూనిట్ సెంటర్ నిర్మాణానికి పీవీఎల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తున్నారని తెలిపారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఏదైనా హెల్త్ ఎమర్జెన్సీ తలెత్తితే గత కరోనా అనుభవాలను దృష్టిలో ఉంచుకుని బ్లాక్ లెవెల్ హెల్త్ యూనిట్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసి తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు.కానీ జగన్‌మోహన్ రెడ్డి ప్రజారోగ్య పరిరక్షణ కొరకు ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు వైద్యం చేయించుకునే అవకాశాన్ని కల్పించారన్నారు.అలాగే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా మన ఇంటికే ప్రభుత్వ డాక్టర్‌ను పంపిస్తున్నారన్నారు. ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా కార్పొరేట్ ఆస్పత్రి ఇంటికి వచ్చినట్లు అన్ని వసతులతో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ యూత్ మండలాధ్యక్షుడు బాలం తులసీ, డాక్టర్ డీ బెన్నీ సామ్యూల్, కాలా రామావతారం, కొల్లాబత్తుల తవుడు, కిలారి తవిటి నాయుడు, వెలగపల్లి టోనీ, వేగేశ్న వేణు, మంతెన రామరాజు, మంతెన సూరపరాజు, వర్ధనపు ప్రసంగి, జౌదుల రాజీవ్‌కుమార్, మానుకొండ నాగరాజు, కాలా సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు సీసలిలో ఉచిత మెగా వైద్య శిబిరం

కాళ్ల: మండలంలోని సీసలి గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు శనివారం తెలిపారు. భీమవరం సాయి ఇండియన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గణేష్న శ్రీ రాంబాబు కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఉచిత వైద్య మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. గ్రామంలో సచివాలయం వద్ద నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా



పీవీఎల్. నర్సింహారాజును కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న జిల్లా మైనార్టీ సెల్ నాయకులు

ఆకివీడు: అన్ని విధాలా ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటానని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు తెలిపారు. జిల్లా మైనార్టీ సెల్ ఏర్పాటుకు కృషి చేసిన పీవీఎల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎండీ. జహంగీర్ మాట్లాడుతూ మైనార్టీలంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు నర్సింహారాజు విజయానికి కృషి చేసి, సీఎంకు బహుమతిగా ఉండి నియోజకర్గంను అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎస్కే. రబ్బానీ, జనరల్ సెక్రటరీ ఏకే.అహ్మద్ షరీఫ్, కార్యదర్శి ఎస్కే. మాబూ, ఎస్కే. ఇమామ్, కార్యవర్గ సభ్యులు ఎస్కే. నిసార్, ఎస్కే. షరీఫ్, ఎండీ. మోహిద్దీన్ మీరా, సలీమ్ ఖాన్, ఛాన్ భాషా తదితరుల పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన అవసరం



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న వక్తలు

పాలకోడేరు: రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన అవసరం న్యాయవాదులు డి.రాధ, బి వి సూర్యస్వాతిలు తెలిపారు. శనివారం విస్సాకోడరులో మాతా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీస్ సిబ్బంది సీహెచ్ విజయ, న్యాయవాది బీ.శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

సోమేశ్వరుని సన్నిధిలో గ్రంధి ప్రత్యేక పూజలు

భీమవరం(ప్రకాశం చౌక్): మాఘమాసం శుక్లపక్షం పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం భీమవరం పంచారామ క్షేత్రం శ్రీఉమాసోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, సత్యరాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రంధి శ్రీనివాస్ దంపతులు, కుటుంబ సభ్యులు శ్రీఉమా సోమేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రంధి శ్రీనివాస్, సత్యరాణి దంపతులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం వేదమంత్రల నడుమ, సంప్రదాయబద్ధంగా రుద్ర పాశుపత హోమం నిర్వహించారు .11 మంది రుత్వికలతో రుద్ర పాశుపత హోమం, పాశుపత పూర్వక మహాభిషేకం, ఏకాదశ పూర్వక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ పరమేశ్వరుని దయతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని పార్వతి, అన్నపూర్ణమ్మ అమ్మవార్ల ఆశీస్సులు అందరికి ఉండాలని కోరుకుంటున్నాన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రవితేజ దంపతులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు, కుటుంబ సభ్యులు

పాస్టర్ల సమావేశం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాస్టర్లు

భీమవరం(ప్రకాశం చౌక్): సేవకుల సంక్షేమం, బరియల్ గ్రౌండ్స్ ఏర్పాట్లు పట్ల ధృక్పథం కలిగిన పార్టీకే తమ మద్దతు ఉంటుందని పలువురు పాస్టర్లు అన్నారు. శనివారం భీమవరం గునుపూడి పెంతెకొస్తు ప్రార్థన మందిరం నందు భీమవరం, పాలకోడేరు 200 మంది క్రైస్తవ సేవకులు, ఎఫ్ఎఫ్‌సీఐ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సమావేశంపై పలు అంశాలపై చర్చించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ మంచి ఆలోచనలతో సేవకుల సంక్షేమం కోసం, బరియల్ గ్రౌండ్స్ ఏర్పాటు విషయంలో ధృక్పథం కలిగిన పార్టీకి మద్దతు, పూర్తి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎఫ్‌సీఐ జాతీయ అధ్యక్షులు పీటర్ పుట్ట, రాష్ట్ర అధ్యక్షులు స్టీవెన్ బాబు, జిల్లా అధ్యక్షుడు పాస్టర్ స్టేన్లీ థోమస్, జిల్లా వెల్ఫేర్ అధ్యక్షులు ఐజాక్ పాల్, వైస్ ప్రెసిడెంట్ యోవెల్ రాజు, సెక్రెటరీ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామ రక్ష

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనలో అందించిన సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామ రక్ష అని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు తెలిపారు. పాలకొల్లు ఎన్నికల పరిశీలకుడిగా పాతపాటి శ్రీనివాసరాజును నియమించడం పట్ల నియోజకవర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా శనివారం పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాతపాటి శ్రీనివాసరాజు మాట్లాడుతూ పాలకొల్లు ఎన్నికల పరిశీలకులుగా తనను నియమించటం పట్ల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, మిధున్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని వర్గాల నాయకులను కలుపుకుని వెళ్లి ఇన్చార్జి గుడాల గోపి గెలుపునకు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అటువంటి నాయకున్ని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరికీ పైన ఉందని అన్నారు. జిల్లాలో మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్‌రాజు సూచనల ఉండి, పాలకొల్లు అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామ కృష్ణంరాజు, పార్టీ నాయకులు జవ్వాది సత్యనారాయణ, ముదుండి రామకృష్ణంరాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



పాతపాటి శ్రీనివాసరాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్ సీపీ నాయకులు

మానవుని ఆలోచనలే పరిశోధనకు దోహదం

భీమవరం:మానవుని మంచి ఆలోచనలే పరిశోధకునిగా మారుస్తాయని ఇండియన్ సర్వర్ సీఈఓ ఎం .సాయిసతీష్ చెప్పారు. శనివారం భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన స్ఫూర్తి 23-24 జాతీయ స్థాయి విద్యార్థి సింపోజియంలో ఆయన మాట్లాడారు. ఇంజినీర్‌లోని వినూత్న ఆలోచనలే సమాజంలోని సమస్యలకు పరిష్కార మార్గం అవుతాయన్నారు. ప్రపంచమంతా ప్లాస్టిక్ వినియోగంలో ఉన్నా మనదేశంలో మాత్రం ప్లాస్టిక్‌ను ఉపయోగించి రోడ్ల నిర్మాణం చేపట్టడంలో ప్రపంచంలో నెంబర్ వన్ స్థాయిలో విజయం సాధించిందని సాయి సతీష్ చెప్పారు. ఇన్నోవేషన్‌తో అద్భుత ఫలితాలు సాధించవచ్చునన్నారు. కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు మాట్లాడుతూ ప్రపంచానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలంటే సివిల్ మెకానికల్, ఎలక్ట్రికల్ వంటి అన్ని విభాగాలుంటేనే సాధ్యమవుతుందన్నారు. అందువల్లే ప్రభుత్వం మల్టీ డిసిప్లినరీ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సీఎస్సీ హెడ్ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు సింపోజియం ఒక వేదికగా నిలుస్తుందన్నారు. అనంతరం సాయిసతీష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో జీఎస్‌వీ శిరీష, కేవీ కృష్ణంరాజు, జె.రజనీకాంత్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భీమవరం ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో సాయిసతీష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

రేలంగిలో భారీ అన్నసమారాధన



రేలంగిలో అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

ఇరగవరం: మండలంలోని రేలంగి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ ముగింపు మహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అఖండ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లింగంపల్లి లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యం

ఉండి: ఉండి నియోజకవర్గంలో రాబోయే సాధారణ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ లీగల్‌సెల్ అధ్యక్షుడు జీ సుందర్‌కుమార్ అన్నారు. శనివారం తాడేపల్లిలో జరిగిన రాష్ట్ర స్థాయి లీగల్‌సెల్ ఎన్నికల వర్క్‌షాపులో నియోజకవర్గం నుంచి జీ సుందర్‌కుమార్, ఆకివీడు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు బంటుమిల్లి సురేష్ కుమార్ పాల్గొన్నారు.



తాడేపల్లిలో రాష్ట్రస్థాయి లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

జగనన్న పాలనలో పేదలకు పక్కా ఇళ్లు

ఉండి: గత ప్రభుత్వాల సమయంలో గృహనిర్మాణ రుణాలు పొంది చెల్లించని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన్‌టైం సెటిల్‌మెంట్(ఓటీఎస్)తో ఎంతో మందికి మేలు జరిగిందని ఎన్నార్పీ అగ్రహారం సర్పంచ్ సూరవరపు కనకదుర్గ, ఎంపీటీసీ మున్నలూరి సువర్ణలక్ష్మి అన్నారు.గ్రామంలోని 77 మంది ఓటీఎస్ లబ్ధిదారులు 60 మందికి డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదలకు ఎంతో మేలు చేశారన్నారు. త్వరలోనే మిగిలిన లబ్ధిదారులకు కూడా రిజిస్ట్రేషన్ చేసి డాక్యుమెంట్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూరవరపు వెంకటాచార్యులు, కార్యదర్శి జేవీటీ నాయుడు, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఎన్నార్పీ అగ్రహారంలో రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి

కాళ్ల: ఆలయాల అభివృద్ధికి ధర్మకర్తల మండలి సభ్యులు కృషి చేస్తూ స్వామివారి సేవలో తరించాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు అన్నారు. కాళ్ల మండలం బొండాడ గ్రామంలో శ్రీ పార్వతి సమేత భోగేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి దేవస్థానం దేవస్థానాల ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. శ్రీ పార్వతి సమేత భోగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా కె.వి.ఆర్.సూర్యనారాయణ, శ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి దేవస్థానం చైర్మన్‌గా మందపాటి రాములను నియమించారు. అనంతరం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ పాలనలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక స్థానం ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, పెన్మెత్స విశ్వనాథరాజు, మన్నే నాగరాజు, మన్నే శ్రీనివాస్, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, మన్నే సోమేశ్వరరావు, మందపాటి రవి, కందుల హనుమ, కందుల వెంకట మల్లిఖార్జునరావు, పెనుమత్స రంగరాజు, సర్పంచ్‌లు గోళ్ళ సత్యనారాయణ, తానంకి నాగరాజు, సాగిరాజు సుబ్బరాజు, తానుకొండ వెంకటేశ్వరరావు, దేవస్థానం ఈఓ వేగేశ్న ఆంజనేయరాజు, ఆలయ సిబ్బంది, పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



బొండాడలో నూతన ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

ఘనంగా గీతామందిర ప్రతిష్ఠ

ఉండి: మండలంలోని రాజులపేటలో పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి, స్వయంభూ మహిషాసుర మర్ధిని ఆలయంలో పునః నిర్మాణం చేపట్టిన గీతామందిరాన్ని దత్తపీఠం నాగానంద సరస్వతీ స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్ఠ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, మండపారాధనలు, పుష్పాదివాసం, జలాధివాసం, అగ్నిప్రతిష్ఠాపన, మూలమంత్రహోమం, మూర్తి హోమంపూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ, ఆలయ ప్రధానార్చకులు సన్నిధిరాజు కృష్ణ, సన్నిధిరాజు శేషగిరి, ఆలయ చైర్మన్ అయినంపూడి రామకృష్ణంరాజు, మాజీ చైర్మన్ రుద్రరాజు వరలక్ష్మీ, పాకలపాటి రామరాజుపండితులు సన్నిధిరాజు చలపతిరావు, టీ సాయి,టీ కిరన్ ,వై ఫని, దీపు, ఎస్ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గీతామందిర ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మావుళ్లమ్మ ఆలయంలో హోమం

భీమవరం (ప్రకాశంచౌక్): శ్రీ మావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానంలో శనివారం మాఘ పౌర్ణమి సందర్భంగా చండీహోమం నిర్వహించారు. 88 మంది దంపతులు ఈ హోమంలో పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిరార్వహణాధికారి మహాలక్ష్మి నగేష్ తెలిపారు. ఆలయ ధర్మకర్తలి మండలి చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, సభ్యులు ముత్యాల రామారావు, మావూరి సుందరరావు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

భీమవరం: మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్అదాలత్‌లో భీమవరం ఒకటో అదనపు సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉన్న పాలకోడేరు, వీరవాసరం, కాళ్ళ పోలీస్ స్టేషన్స్‌కు సంబంధించిన క్రిమినల్ కేసులు, భీమవరం ఎక్సైజ్ స్టేషన్‌లకు సంబంధించిన కేసులను రాజీ చేసి కక్షిదారులకు సమన్యాయం అందించడానికి కృషి చేయాలని ఒకటో అదనపు సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు అన్నారు. శనివారం తన చాంబర్‌లో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి బాధితులు, ముద్దాయిలకు సమన్యాయం జరిగేలా కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. అన్ని కోర్టుల్లోనూ ముందస్తు లోక్ అదాలత్ బెంచ్‌లను నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. లోక్‌అదాలత్‌కు ప్రత్యక్షంగా హాజరుకాలేని వారు వర్చ్యువల్‌గా హాజరు కావచ్చునన్నారు.



భీమవరంలో పోలీసు అధికారులతో మాట్లాడుతున్న జడ్జి సురేష్‌బాబు

దిరిసుమర్రులో అవగాహన

భీమవరం అర్బన్: ప్రతి చిన్న సమస్యకూ పోలీస్ స్టేషన్, కోర్టులకు వెళ్లకుండా గ్రామ స్థాయిలో పెద్దల సమక్షంలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్యానల్ లాయర్ డి.రవికిరణ్ అన్నారు. భీమవరం మండలంలోని దిరుసుమర్రు గ్రామంలో శనివారం మార్చి 9న జరిగే జాతీయ లోక్‌అదాలత్ ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.